క్లుప్తంగా

మెరుగైన వైద్యసేవలు అందించాలి

● డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

చింతపల్లి: వైద్య సిబ్బంది.. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, రోజువారి ఓపి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని ఆదేశించారు. ఆయన వెంట వైద్యాధికారులు శ్రీదేవి, ఇక్బాల్, వైద్య సిబ్బంది ఉన్నారు.

అక్టోబర్ 2న చిత్ర లేఖనం పోటీలు

మిర్యాలగూడ అర్బన్ : గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ హమీద్ షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3నుంచి 5తరగతులు చదువుతున్న విద్యార్థులు చిత్రలేఖనం, 6నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు వ్యాసరచన పోటీలో అర్హులని పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

సీజ్ చేసిన వాహనాలకు రేపు వేలం

దేవరకొండ : దేవరకొండ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు సోమవారం వేలం పాట నిర్వహించనున్నట్లు దేవరకొండ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు వాహనాలకు రూ.10 వేల డిపాజిట్ చేసి సోమవారం ఉదయం పదిగంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వేలంపాటలో ఎలాంటి వాహనాన్ని కొనని పక్షంలో డిపాజిట్ తిరిగి చెల్లించనున్నట్లు తెలిపారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నల్ల గొండ ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

హాలియా : పీఆర్‌టీయూ టీఎస్ జిలా నూతన కార్యవర్గాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గంలో అనుముల మండలం నుంచి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఎం.ఉమారెడ్డి, పాంపటి అరవింద్‌కుమార్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలుగా ఎ శైలజ, జిల్లా ఉపాధ్యక్షులుగా సీహెచ్ వెంకట్‌రెడ్డి, లోక్యానాథ్, జిల్లా మహిళ కార్యదర్శిగా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శిగా విజయపాల్‌రెడ్డి నియమితులయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను ఆ సంఘం అనుముల మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మంచికంటి మధు, చెన్ను వెంకట్‌రెడ్డి అభినందించారు.

'రాంనగర్ బన్ని' సినిమా యూనిట్ సందడి



కేఎస్‌ఎం కళాశాల విద్యార్థులతో ముచ్చటిస్తున్న సినిమా యూనిట్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : హీరోగా చంద్రహాస్, హీరోయిన్‌లు విస్మయశ్రీ, రిచా జోష్, అంబికా వాణిలు నటించిన 'రాంనగర్ బన్ని' సినిమా యూనిట్ సభ్యులు శనివారం మిర్యాలగూడలో సందడి చేశారు. స్థానిక కెఎల్‌ఎన్ జూనియర్ కళాశాలలో సినిమా ప్రమోషన్‌లో భాగంగా విద్యార్థులతో ముచ్చటించారు. సినిమా యూనిట్ సభ్యులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో రాంనగర్ బన్ని సినిమా నిర్మాతం మలయాలం ప్రభాకర్, కళాశాల కరస్పాండెంట్ కిరణ్‌కుమార్, కళాశాల డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్‌ఎస్ రెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, సత్యనారాయణ ఉన్నారు.

జానపద నృత్య ప్రదర్శన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న డీఈఓ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఎస్‌సీఈఆర్‌టీ తెలంగాణ జనాభా ఎడ్యుకేషన్ సెల్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి నృత్య ప్రదర్శన పోటీల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. ఉమ్మడి కుటుంబం ప్రాధాన్యం, ఆ పోటీల్లో చక్కగా నృత్యాలతో వివరించారు. దీంతో వీరికి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించినట్లు పాఠశాల ఎస్‌ఓ కవిత తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులను జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి ప్రత్యేకంగా అభినందించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎస్‌ఓ కవిత మాట్లాడుతూ విద్యార్థినులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ రాణించాలని కోరారు.

అద్దె భవనం.. అవస్థలు అనేకం

- సొంత భవనాలకు నోచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు
- ఐదేళ్ల నుంచి నిర్మాణ దశలోనే భవనాలు
- ఇబ్బందులు పడుతున్న గర్భిణులు, బాలింతలు, చిన్నారులు



డిండి అద్దెభవనంలో భోజనం చేస్తున్న గర్భిణులు, బాలింతలు



డిండిలో పనులు పూర్తికాని అంగన్‌వాడీ కేంద్ర భవనం

డిండి : అంగన్‌వాడీ కేంద్రాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అద్దె భవనాలు..ఇరుకు గదులు.. మూత్రశాలలు లేక చిన్నారులు, నిర్వాహకులు అష్టకష్టాలు పడుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వాలు వేల కోట్లు ఖర్చు చేసి వివిధ శాఖల సంబంధించిన పక్కా భవనాలను నిర్మిస్తున్నారు. కానీ అద్దె అభనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీలకు మాత్రం నూతన భవనాలను మంజూరు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రజలు వాపోతున్నారు. దేవరకొండ, కొండమల్లేపల్లి, చింతపల్లి మూడు అంగన్‌వాడీ ప్రాజెక్టులో కలిపి మొత్తం 648 అంగన్‌వాడీ కేంద్రాలుండగా వీటిలో అంగన్‌వాడీ కేంద్రాలుండగా వీటిలో అంగన్‌వాడీ విత్ ఇన్‌ఫ్రా కింద 254 కేంద్రాలు ఉన్నాయి. వీటిలో సొంత భవనాలు 114 కేంద్రాలుండగా 59 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. వివిధ శాఖలకు చెందిన భవనాల్లో 162 అంగన్‌వాడీ సెంటర్లు కొనసాగుతున్నాయి. ఈ అంగన్‌వాడీల్లో మొత్తం 2280 మంది గర్భిణులు, 1869 బాలింతలు, ఆరు నెలల నుంచి మూడేళ్ల వయస్సు ఉన్న చిన్నారులు 9945మంది, 3 నుంచి 6 సంవత్సరాల లోపు 5910 పిల్లలు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని పొందుతున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేంద్రాలు అరకొర వసతుల నడుమ కొనసాగుతుండటంతో ప్రతి రోజూ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, ఇబ్బందులు పడుతున్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు వెళ్లినప్పుడు కనీసం మూత్ర శాలలు కూడా ఉండని పరిస్థితి.

మూడేళ్ల నుంచి ఒక్క నూతన భవనం మంజూరు కాలే..

దేవరకండ ప్రాజెక్టు పరిధిలో 284 అంగన్‌వాడీ సెంటర్లకుగాను వాటిలో కేవలం 36 సొంతభవనాలుండగా అద్దె భవనాలు, వివిధ ప్రభుత్వ శాఖల భవనాల్లో కొనసాగుతున్నా 248 అంగన్‌వాడీ సెంటర్లకు గడిచిన మూడేళ్ల కాలంలో ఒక్క నూతన భవనం కూడా మంజూరు కాలేదని స్థానిక సీడీపీఓ చంద్రకళ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2019 సంవత్సరం వరకు పలు గ్రామాల్లో 18 అంగన్‌వాడీ సెంటర్లకు వివిధ శాఖల ద్వారా నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. కానీ ఆ పనులు ప్రారంభమై దాదాపు ఐదేళ్ల కావస్తున్నా వాటిలో సగం భవన నిర్మాణాలు కూడా పూర్తికాలేదని తెలుస్తోంది. ఇదేమిటని సంబంధిత కాంట్రాక్టర్లను అడగటంతో పూర్తి స్థాయిలో బిల్లులు అందక పోవడంతోనే నిర్మాణ పనులు మధ్యలోనే నిలిపి వేశామని వారు పేర్కొన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టి మంజూరైన భవనాలన్నా త్వరగా పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులకు గురవుతున్నాం



అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో అరకొరగా వసతులు ఉన్నాయి. దీంతో ప్రతి నిత్యం పౌష్టికాహా రాన్ని తీసుకోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. ముఖ్యంగా చిన్నారులకు ఆటస్థలం, తాగునీటి సౌకర్యం తప్పకుండా ఏర్పాటు చేయాలి.

– బొప్పన చందన, గర్భిణి

పక్కా భవనాలు నిర్మించాలి



అద్దె భవనాలు, వివిధ శాఖల ప్రభుత్వ పాతబడిన గదుల్లో కొనసాగుతున్నాయి. అంగన్‌వాడీ సెంటర్లకు వెళ్లిన సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని మాతోపాటు చిన్నారులకు కూడా ఆందోళనకు గురవుతున్నాం. అంగన్‌వాడీ సెంటర్లన్నంటికీ పక్కా భవనాలు నిర్మించాలి.

– ఇంజమూరి మమత, బాలింత

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



అద్దెభవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ సెంటర్లకు నూతన భవనాలు నిర్మించాలని, నిర్మాణ దశలో ఉన్న వాటికి బిల్లులు చెల్లించాలని ఇప్పటి వరకే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– చంద్రకళ సీడీపీఓ, దేవరకొండ

లోక్ అదాలత్ తీర్పే అంతిమం

● జిల్లా ఐదో అదనపు న్యాయమూర్తి వేణు



మాట్లాడుతున్న జిల్లా ఐదో అదనపు న్యాయమూర్తి వేణు

మిర్యాలగూడ టౌన్ : జాతీయ లోక్ అదాలత్ తీర్పే అంతిమమని జిల్లా ఐదో అదనపు న్యాయమూర్తి జి.వేణు అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొని మాట్లాడారు. పైసా ఖర్చు లేకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పూర్తి స్థాయిలో అవగాహన లేకపోవడంతో చిన్న చిన్న సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ముందుగా బార్ అసోసియేషన్ కార్యదర్శి సకినాల వేలాద్రి, లింగంపల్లి శ్రీనివాస్, వై. చంద్రశేఖర్‌రెడ్డి, రఘుమారెడ్డిలు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. మిర్యాలగూడ కోర్టులోని ఐదు కోర్టుల ద్వారా 687 కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ సభ్యులు కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, రెండో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.అపూర్వ రవళి, స్పెషల్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీదేవి, లోక్‌అదాలత్ బెంచి సభ్యులు ఎం. కుమార్‌రెడ్డి, డి.మట్టయ్య, వెంకన్న, రాజశేఖర్, ఎస్‌ఆర్‌కె ప్రభాకర్, జ్యోతి, రామకృష్ణ, సుశ్మిత, మల్లేష్, గంగాభవాని, లయన్స్‌క్లబ్ సభ్యులు మాధవరెడ్డి, గోపాలకృష్ణ, శ్రీనివాస్ తదితరులున్నారు.

నిడమనూరులో జాతీయ లోక్ అదాలత్

త్రిపురారం : నిడమనూరు మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన 210 మందికి జడ్జి బీఎస్‌ఎన్ సుమబాల జరిమానా విధించారు. 30 కేసులు రాజీ పడినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ ఉన్నం చిన వీరయ్య, అడ్వకేట్లు బీఎస్‌ఎన్‌య రాజు, పాదిల శ్రీను, నాగరాజు, వినోద్, దుప్పిల కోటేశ్వర్ రెడ్డి,ఎంపీ కోటి రెడ్డి, హాలీయా సీఐ, పలువురు ఎస్‌ఐలు పాల్గొన్నారు.

కాస్తు, కబ్జా ప్రకారమే పట్టాలు ఇస్తాం



సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రైతులు ఏ భూములు సాగుచేసుకుంటున్నా కాస్తు, కబ్జా ప్రకారం ఎంజాయింట్ సర్వే చేసి పట్టాలు అందిస్తామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా తిరుమలగిరి సాగర్ మండలంలో నెల రోజులకుపైగా కొనసాగుతున్న భూసర్వేలో భాగంగా రెండు రెవెన్యూ శివారుల మధ్య ఏర్పాటు చేసే హద్దురాళ్లను శనివారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. చింతలపాలెం రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 60లో ఆర్‌ఎస్‌ఆర్‌లో భూములను పరిశీలించి బౌండరీలను ఏర్పాటు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నంబర్ 12లో సోమవారం నుంచి సర్వే కొనసాగించాలని ఫారెస్టు అధికారులకు సూచించారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. వారి వెంట పైలట్ ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యం, ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, డీఈ రమణయ్య, యువజన కాంగ్రెస్ నేత మేరావత్ మునినాయక్, శ్రీను నాయక్, పరమేష్ నాయక్, బిచ్యాలు, అధికారులు ఉన్నారు.

దాతల సహకారం అభినందనీయం

● ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి



సామగ్రి రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ

హాలియా : ప్రభుత్వ పాఠశాలలకు దాతలు సహకారం అందించడం అభినందనీయమని ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్‌ఎల్‌బీసీలో ఉన్న అనుముల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ సారథ్యంలో విద్యాధన్ ఫౌండేషన్, అచోరన్ కంపెనీల సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన రూ.3లక్షల విలువ గల పుస్తకాలు, బీరువా, టెబుల్స్, చైర్స్, స్పోర్ట్స్ కిట్స్‌ను ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, విద్యాధన్ ఫౌండేషన్ సభ్యులు కృషి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్‌రెడ్డి అనిల్ కుమార్‌ను అభినందించారు. అనంతరం ఎంపీ రఘువీర్‌రెడ్డి విద్యార్థులతో ముచ్చటించి అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, విద్యాధన్ ఫౌండేషన్ ఫౌండర్, సభ్యులు ఈదర లక్ష్మీప్రసన్న, హరిత, రమేష్, శివ, పాఠశాల ప్రిన్స్‌పాల్ రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, శ్రీను యాదవ్, రమేష్, సైదులు యాదవ్, జగదీశ్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎంపీకి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వినతి

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ జేఏసీ సంఘం సభ్యులు శనివారం ఎంపీ రఘువీర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో జేఏసీ సంఘం నాయకులు సతీష్‌కుమార్, టి శాలెం రాజు, వినోద్, పద్మ, మేరీ, లోకనాథం, నరేందర్‌రెడ్డి ఉన్నారు.

భారత విప్లవ ప్రతీక.. భగత్‌సింగ్



మిర్యాలగూడ : దామరచర్లలో భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దవూర : భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు



దేవరకొండ : యూఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ : భారత విప్లవ ప్రతీక భగత్ సింగ్ జయంతిని దామరచర్ల మం డల కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో..

మిర్యాలగూడ అర్బన్ : స్వాతంత్య్ర ఉద్యమచరితను మలుపుతిప్పిన వీరయోధుడు షాహీద్ భగత్ సింగ్ జయంతిని ఏఐవైఎఫ్, సీపీఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో యాద్గార్‌పల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని నేతాజీ హైస్కూల్‌లో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు.

డిండి: మండ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు శనివారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల నవీన్ ముఖ్య అతిథిగా హాజరై భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

చింతపల్లి : మండల కేంద్రం తో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భగత్ సింగ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో.. ఎక్స్‌రోడ్డు వద్ద యువత భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొండమల్లేపల్లి: పట్టణ కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

భగత్ సింగ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

దేవరకొండ : షాహీద్ భగత్‌సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలమల్ల ఆంజనేయులు అన్నారు. శనివారం ఏఐఎస్‌ఎఫ్ దేవరకొండ డివిజన్ సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అలాగే యూఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భగత్ జయంతిని నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మహమ్మద్ సొభాన్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): స్వాతంత్య్ర సమర యోధుడు భగత్‌సింగ్ జయంతిని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మెండె అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించారు.

పెద్దవూర : భగత్‌సింగ్ 117వ జయంతిని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ శోభన్‌బాబు పూలమాల వేసి నివాళులర్పించారు.

జానారెడ్డికి మెప్మా ఆర్పీల వినతి



జానారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మెప్మా ఆర్పీలు

నాగార్జునసాగర్ : పట్టణ పేదరిక నిర్మూళన సంస్థ (మెప్మా) ఏర్పాటు నుంచి నేటి వరకు కేవలం రూ.4వేల గౌరవేతనానికే పనిచేస్తున్నామని, కనీసం వేతనం రూ.18వేలు పెంచే విధంగా తమరు సిఫారసులు చేయాలని మాజీ మంత్రి జానారెడ్డికి ఆర్పీలు శనివారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల పంపిణీ చేయడంతో పాటు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే ప్రతి పనిని తమ చేతుమీదుగానే చేసినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు.

సమస్యల పరిష్కారానికి తనను కలవచ్చు : జానారెడ్డి

ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి సాగర్‌లోని తమ నివాసంలో కలవొచ్చని మాజీమంత్రి కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. సాగర్‌కు వచ్చినప్పుడు రోజూ ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు ఎప్పుడైనా వచ్చి సమస్యలు చెప్పొచ్చని లేదా వినతిపత్రంలోనైనా రాసి ఇవ్వొచ్చని తెలిపారు. ఉదయం 9గంటల ముందు అలాగే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత వచ్చిన సమయం వృథా చేసుకోవద్దని ఆ సమయంలో వేరే పనుల్లో ఉంటామని తెలిపారు.

అభ్యుదయ కవి గుర్రం జాషువాకు నివాళి



హాలియా : జాషువా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ కృష్ణమూర్తి

మిర్యాలగూడ : ప్రజాకవి గుర్రం జాషువా 129వ జయంతిని శనివారం మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శిరీష జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చింతపల్లి: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఈఓ అంజయ్య, టీఎస్ యూటీఎఫ్‌నాయకులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.

దేవరకొండ : అభ్యుదయ కవి గుర్రం జాషువా 129వ జయంతిని శనివారం ఎమ్మార్పీఎస్, ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హాలియా : అభ్యుదయ కవి గుర్రం జాషువా 129వ జయంతి వేడుకలను శనివారం హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కవి గుర్రం జాషువా చిత్ర పటానికి ఎంఈఓ గుండా కృష్ణమూర్తి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



దేవరకొండ : మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్, మున్సిపల్ అధికారులు

దేవరకొండ : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి అన్నారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాకేశ్, పర్యావరణ ఇంజనీర్ సక్రునాయక్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

పంచాయతీ సిబ్బందికి వైద్యపరీక్షలు

త్రిపురారం : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో త్రిపురారం, నీలాయిగూడెం, అంజనపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని పంచాయతీ సిబ్బందికి మండల వైద్యాధికారి శంకర్ వైద్యపరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకయ్య, హెల్త్ అసిస్టెంట్ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్ద మల్లయ్య సేవలు చిరస్మరణీయం




మల్లయ్య విగ్రహ ఆవిష్కరణలో రవీంద్ర కుమార్

చింతపల్లి : మండలం నెల్వలపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నేత బూరుగు పెద్ద మల్లయ్య సేవలు చిరస్మరణీయమని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన పెద్ద మల్యయ్య విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాసాగర్‌రావు, నాయకులు శ్రీశైలంగౌడ్, తులసీరామ్ పాల్గొన్నారు.

విగ్రహ ఆవిష్కరణలో ఎంపీ, ఎమ్మెల్యే

మండల పరిధిలోని నేల్వలపల్లిలో బూరుగు పెద్ద మల్లయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో శనివారం నల్గొండ ఎంపీ రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, వెంకటయ్య గౌడ్, సంజీవ రెడ్డి, యాదవ్ పాల్గొన్నారు.

మాడుగులపల్లి ఎస్‌ఐగా కృష్ణయ్య



వేములపల్లి(మాడులపల్లి) : మాడుగులపల్లి మండల నూతన ఎస్‌ఐగా ఎస్.కృష్ణయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శోభన్‌బాబు నల్లగొండ వీఆర్‌కు వెళ్లగా మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐగా పనిచేస్తున్న ఎస్.కృష్ణయ్య మాడుగులపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తనవంతుగా కృషి చేస్తానన్నారు.

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబానికి జానారెడ్డి పరామర్శ

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన చెన్ను అచ్చిరెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జానారెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డిలు శనివారం బట్టుగూడెం గ్రామానికి వెళ్లి అచ్చిరెడ్డి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి మండలంలోని పొల్కంపల్లి మాజీ సర్పంచ్ గున్‌రెడ్డి నారాయణరెడ్డి కుమారుడు రవీందర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శనివారం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

పెద్దఅడిశర్లపల్లి : పెద్ద అడిశర్లపలి మండలంలోని వద్దిపట్ల మాజీ ఉప సర్పంచ్ వెంకటయ్య ఇటీవల మృతి చెందాడు. శనివారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ వెంటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

డిండి : మండల కేంద్రానికి చెందిన చేమాను లక్ష్మమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. శనివారం పట్టణానికి చెందిన 'డిండి యువత చేయూత' ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబసభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పున్న దినేశ్, శ్రీనివాస్‌గౌడ్, ఏటి కృష్ణ, బొల్లె శైలేశ్, ఖయూమ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, డీఎస్పీకి ఆహ్వానం

మిర్యాలగూడ : పట్టణంలో నిర్వహించే దేవీ నవరాత్రుల మహోత్సవాలకు హాజరు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి, డీఎస్పీ రాజశేఖర్‌రాజులకు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేపాల పురుషోత్తంరెడ్డిలు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.